నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

బుధవారం | జనవరి 08, 2025 | www.navatelangana.com

ఇరగకాసిన జీడి కాయలు



నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని పలు గ్రామాల శివారుల అటవీ ప్రాంతాల్లో జీడి చెట్లకు జీడి కాయలు ఇరగకాశాయి. జీడి పలుకులలో అనేక పోషకాలు ఉంటాయి. అయితే జీడి కాయలను ప్రజలు విరివిగా వినియోగిస్తుంటారు. జీడి కాయలను పప్పు కూరలలో వేసుకుంటారు. కాళ్ల చేతుల నొప్పులున్న వారు అరచేతి, అరి కాళ్లకు జీడీని వాడుతారని పలువురు పేర్కొంటున్నారు. వీటీ పలుకులు తీసి అమ్ముతారు. వాటికి మార్కెట్లో మంచి గిరాకి ఉంటుంది. జీడి పలుకులకు మార్కెట్‌లో మంచి ధర ఉంటుంది. ఆయుర్వేదిక మందుల్లో విరివిగా వినియోస్తుంటారు. మరికొందరు రైతులు విత్తనాలలో వేసుకుని భద్రపరస్తారని తెలిపారు. మరికొందరు జీడీ పచ్చడి సైతం తయారుచేస్తారని సమాచారం.

సంక్రాంతికి 444 ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పల్లె ప్రజలు ఆనందోత్సవాలతో 3 రోజుల పాటు నిర్వహించుకునే సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారి కోసం టీజీఎస్ఆర్టీసీ రీజియన్ ప్రత్యేక బస్సులను ఏర్పాట్లు చేసిందని రీజినల్ మేనేజర్ టి.జ్యోస్న తెలిపారు. రీజియన్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ప్రయాణీకులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యేకంగా 444 బస్సులను నడుపుతున్నట్టు తెలిపారు. దూర ప్రాంతాలకు, ప్రత్యేకంగా ఆంధ్ర ప్రాంతానికి వెళ్ళే ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్మూర్, బోధన్, నిజామాబాద్-1, నిజామాబాద్-2, బాన్సువాడ, కామారెడ్డి నుండి హైదరబాద్ వరకు విజయవాడ వరకు స్పెషల్ బస్సులను నడపబడుతున్నాయని, ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగినన్ని బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. జనవరి 9 నుంచి 12 వరకు , జనవరి 16 నుంచి 20 వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణీకులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

అర్హులకే రైతు భరోసా

- 6 గ్యారంటీలు అమలు చేసి తీరుతాం
- కవిత ఏ ముఖం పెట్టుకొని బీసీల జపం చేస్తుంది..?
- కష్టపడ్డ వారికి స్థానిక సంస్థల్లో తగిన ప్రాధాన్యత
- జిల్లాకు త్వరలో మంత్రి పదవి
- పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్



మాట్లాడుతున్న మహేశ్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు నూరైనా 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పాలనలో బీసీ కార్పొరేషన్‌కు ఒక్క నయా పైసా ఇవ్వలేదని, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏ ముఖం పెట్టుకొని బీసీల జపం పఠిస్తున్నారన్నారని ప్రశ్నించారు. వచ్చే నాలుగేండ్లలో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని జోస్యం పలికారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని నడ్‌పల్లిలోని కెఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ సమీక్ష సమావేశానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల మయంగా మార్చారని, కెసిఆర్ చేసిన అప్పుల వల్లే రాష్ట్రానికి వస్తున్న ఆదాయం వడ్డీల రూపంలో చెల్లిస్తున్నామన్నారు. ఏడున్నర లక్షల కోట్ల అప్పుచేసి మనందరి నెత్తిన పెట్టారని ఆరోపించారు. జిల్లాకు పుష్కలమైన నాయకత్వం ఉన్నదని, మంత్రి పదవి కచ్చితంగా వచ్చి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో చేసి చూపించిందని, చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పుకోలేక పోతున్నామన్నారు. రైతురూణమాఫీ కానీ రైతుల కోసం మంత్రులతో మాట్లాడీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడొద్దని, కష్టపడ్డ వారికి స్థానిక సంస్థల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి తిరుతమని దీనిలో ఎవరికి ఏలాంటి అనుమానం అవసరం లేదన్నారు. 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమిస్తే ఇప్పుడు టి పిసిసి పదవి ఇచ్చి గౌరవించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి పార్టీ కార్యకర్తలు, నాయకుల కృషి పట్టుదల ఉందడంవల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలంటే ప్రతి కార్యకర్తలు అందరూ కిందిస్థాయి నుంచి గట్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.

కవిత ఆస్తుల లెక్క చెప్పాలి

ఒకప్పుడు కవిత ఆస్తులు.. ప్రస్తుత ఆస్తుల లెక్క చెప్పాలని సవాల్ విసిరారు. కేటీఆర్ పై చట్టప్రకారం చర్యలు ఉంటాయని, కేవలం 39 సీట్లు రావడంతో కేసీఆర్ ఫామ్ హౌజ్కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. బీజేపీ మతం పేరు తోనే కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఏడాది కాలంలో కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో మంత్రులు సంజయ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధిపై కేసీఆర్, కేటీఆర్ తో చర్చకు సిద్ధమన్నారు.

'స్థానిక' ఎన్నికలపై దృష్టి సారించాలి : కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ

కాంగ్రెస నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జోడో నినాదంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ముందుకెళ్లాలని సూచించారు. వేదిక మీద ఉన్నా.. కింద ఉన్నా.. మనమంతా ఒక్కటేనని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ మనకు శత్రువులని.. మనలో మనం కాదన్నారు.

జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. కాంగ్రెస్ లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయన్నారు. మేం మంత్రి పదవుల్లో ఉండడానికి కారణం కార్యకర్తల కృషి ఉందని అన్నారు.

అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ, ఏఐసీసీ కార్యదర్శి వేణుగోపాల్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ భూపతిరెడ్డి, డాక్టర్ సంజయ్కుమార్, లక్ష్మణ్, తదితరులు మాట్లాడారు. సమావేశం ప్రారంభించిన అనంతరం మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ల ఛైర్మన్లు ఈరవత్రి అనిల్, అన్వేష్‌రెడ్డి, తాహెర్ బిన్ హందాన్, కాంగ్రెస్ ఆర్మూర్, బాల్కొండ ఇన్‌చార్జిలు సునీల్ రెడ్డి, వినయ్ రెడ్డి, నాయకులు నగేశ్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు



కరపత్రాలను విడుదల చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-గాంధారి

సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25వ తదీ నుంచి 28 వరకు నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహా సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్‌గౌడ్, మోతీరాం నాయక్ పిలుపునిచ్చారు. గాంధారి మండల కేంద్రంలో మంగళ వారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా ఇంటింటికి సీపీఐ(ఎం) పేరుతో పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్క ఇంటికి వెళ్తారని కావున ప్రజలు సహకరించాలని అన్నారు. అదేవిధంగా ఈ రాష్ట్ర మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారంకోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని కావున ప్రజలు ఈ మహాసభల ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కిషన్ రావు, మధు, రాములు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పని చేయాలి

- జూనియర్ కాలేజీని సందర్శించిన డీఐఈవో



నవతెలంగాణ-డిచ్‌పల్లి

విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ సూచించారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో తరగతి గదులను సందర్శించారు. అధ్యాపకుల బోధన, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ప్రిన్సిపల్ అధ్యాపకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ప్రతి రోజు విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ, దృష్టిని కొనసాగించాలని అన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వస్తున్న పేద, బడుగు, బలహీన విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసే విధంగా విద్యను అందించాలని అన్నారు. 2024 - 25 విద్యా సంవత్సరం రానున్న వార్షిక పరీక్షలకు అధ్యాపకులు 90 రోజుల ప్రణాళిక ప్రకారం బోధన చేసి, ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి ఫలితాలను సాధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ జలగం తిరుపతి రావు విద్యార్థిని విద్యార్థులలో మానసిక ఒత్తిడిని తట్టుకునేందుకు చేయాల్సిన చర్యలు వివరించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ చంద్రవిఠల్ తో పాటు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కంటైనర్ డిపో నిర్మిస్తే సరుకుల ఎగుమతి సులభం

- కలెక్టర్‌కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వినతి



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్‌లో కంటైనర్ డిపో నిర్మిస్తే ఇక్కడ తయారైన సరుకులు వేరే దేశాలకు సులభంగా ఎగుమతి అవుతాయని దానివల్ల ఇక్కడ వ్యాపా రాలు, కొత్త పరిశ్రమలు అభివృద్ధిచెందే అవకాశం ఉందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిజా మాబాద్ అధ్యక్షులు ఆర్.జగదీశ్వర్ రావు అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతుని కలిసి జిల్లాలోని పరిశ్రమ లకు, వ్యాపా రస్తులకు సంబంధించి సమస్యలపై మెమొరాండం సమర్పించారు. నిజామాబాద్‌లో ఇండస్ట్రియల్ కారిడార్, ఇండస్ట్రియల్ ఎస్టేట్ పట్టణ చుట్టూ పక్కల 15 కిలోమీటర్ల లోపు వరకు స్థాపించాలని దాని వల్ల అనేక పరిశ్రమలు, వ్యాపారాలు, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అదే విధంగా సికింద్రాబాద్, నిజామా బాద్, పెద్దపల్లి రైల్వే లైన్ డబ్లింగ్ చేస్తూ గుడ్స్ షెడ్ కారిడార్ నిర్మించాలని దానివల్ల నిజామాబాద్‌లో వ్యాపారం అభివృద్ధి చెందుతుందని విన్నవించారు. నిజామాబాద్‌లో కంటైనర్ డిపో నిర్మిస్తే ఇక్కడ తయారైన సరుకులు వేరే దేశాలకు సులభంగా ఎగుమతి అవుతాయని దానివల్ల ఇక్కడ వ్యాపా రాలు, కొత్త పరిశ్రమలు అభివృద్ధిచెందే అవకాశం ఉందని తెలిపారు. స్పైస్ బోర్డు ఏర్పాటు అనంతరం పసుపు రైతులకు, వరి రైతులకు తృణ ధాన్యాలు పండించే రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మెలుకువలు నేర్పి వారి ఉత్పత్తులకు మంచి ధర వచ్చేలగా ప్రయత్నం చెయ్యాలని కోరారు. నిజామాబాద్‌లో ఎన్ఏబి ఎల్ లాబొరేటరీ స్థాపిస్తే ఇక్కడి రైతుల సరుకులు ఉన్నత ప్రమాణాలతో ఎగుమతి చెయ్యావొచ్చని, ఈశాన్య రాష్ట్రాలకు, గుజరాత్ రాష్ట్రానికి ఇస్తున్న సబ్సిడీలు నిజామాబాదకు ఇస్తే ఇక్కడ పరిశ్రమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు వి. శ్రీనివాస రావు, గంగాధర్ రావు, అంబోజీ హరిప్రసాద్, జామిల్ సైబర్ న్యాయవాది, పూర్వ అధ్యక్షుడు వెంకట నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ధాన్యం సరఫరా చేయాలి

- 25వ తేదీలోగా ఇవ్వకుంటే రైస్‌మిల్లులపై కేసులు
- సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

2023-24 సంవత్సరం రబీ కాలానికి సి.ఎం.ఆర్. త్వరగా సరఫరా చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం రబీ కాలానికి సంబంధించిన సి.ఎం.ఆర్. (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యానికి అనుగుణంగా మిల్లర్లు సరఫరా చేయలేదని, ఈ నెల 25 లోగా నిర్ణయించిన కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సరఫరా చేయని పక్షంలో సదరు రైస్ మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆయా రైస్ మిల్లులను తనిఖీ చేసి స్టాక్ లను పరిశీలించాలని తెలిపారు. సి.ఎం.ఆర్. త్వరితగతిన సరఫరా చేయాలని అన్నారు. గత ఖరీఫ్ లో సి.ఎం.ఆర్. సరఫరాలపై కలెక్టర్ వాకబు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయించిన తేదీ లోగా సి.ఎం.ఆర్. సరఫరా చేయని మిల్లర్లకు నోటీసులు జారీ చేయనున్నట్టు తెలిపారు. సీఎంఆర్ సరఫరాలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు మిల్లర్లు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, మిల్లర్లు పాల్గొన్నారు.

ఆర్టీఏ కార్యాలయంలో కంటి పరీక్షలు



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవలలో భాగంగా నరసన్నపల్లిలోని ఆర్టీఏ కార్యాలయంలో సోమవారం ఉచిత కంటి పరీక్షలు, రక్త దాన శిబిరం నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వాహనదారులు కంటి పరీక్షలు విధిగా చేసుకోవాలని సూచించారు. కాగా రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన వైద్య బృందానికి, రవాణా శాఖ సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు.

కాగా మోటార్ వెహికల్స్ ఇన్స్‌పెక్టర్ అఫ్రోజు ద్దీన్ రోడ్డు భద్రత మాసోత్స వాల్లో భాగంగా అభ్యుదయ పాఠశాల, దోమకొండలో అవగాహనా కల్పించారు. ఆటో డ్రైవర్స్ విధివిధనలు, నియమాలతో కూడిన ప్రతిజ్ఞ చేయించారు.

ముందుచూపుతో సాగాలి

- 50 ఏండ్లకు సరిపడే తాగునీటి పనులు చేపట్టడం అభినందనీయం
- మంచినీటి సరఫరా పనులు ప్రారంభించిన మంత్రి జూపల్లికృష్ణరావు



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

నవతెలంగాణ-బాన్సువాడ

కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం బాన్సువాడ మున్సిపల్ ప్రాంతంలో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో మంచినీటి సరఫరా పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ 50 సంవత్సరాలకు సరిపడే తాగునీటి సౌక ర్యాల పనులు చేపట్టడం అభినంద నీయమ న్నారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక కృషితో నియోజక వర్గంలో పనులు చేపడుతున్నారని తెలిపారు. నియోజక వర్గంలో 175 కోట్లతో పేదలకు 3500 ఇండ్లు నిర్మించి ఇవ్వనున్నట్టు తెలిపారు.

జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శెట్కర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో తాగునీటి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ ప్రాంతం వంద శాతం ఇరిగేషన్ ప్రాంతమని అన్నారు. బాన్సువాడ నియోజక వర్గం శాసన సభ్యులు, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలో 70 వేలకు పైగా ఇళ్ల, మున్సిపల్‌లో 8900 ఇళ్లు ఉన్నాయని ఆయా గృహాలకు సరిపడా తాగునీటి సౌకర్యాలకు గత స్కీమ్ ద్వారా ఉన్నప్పటికీ, పెరుగుతున్న జనాభా, అవసరాల దృష్ట్యా అమృత్ 2 పథకం కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాబోయే తరాల వారికి నీటి ఎద్దడి సమస్యలు లేకుండా ఉండేందుకు పనులను చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఉన్న నీటి ట్యాంకులకు తోడు మరిన్ని ఎక్కువ సామర్థ్యం గల ట్యాంకుల నిర్మాణాలు చేపట్టనున్నామని తెలిపారు. కోటగల్లి గుట్టమీద 18 లక్షలు లీటర్ల, ఇతర ప్రాంతాల్లో 8 లక్షలు,6 లక్షల, 2 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను నిర్మించనున్నట్లు తెలిపారు. రాబోయే 50 సంవత్సరాల వరకు అవసర మయ్యే నీటి సౌకర్యాలను సమకూరు స్తున్నమని తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గంలో సాగు, తాగు నీటి సమస్యలు తలెత్తకుండా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒకవేయి కోట్లతో ఇరిగేషన్ పనులు చేపట్టినట్టు తెలిపారు. గరీబొల్లకి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని, త్వరలో ఆ ప్రక్రియ ప్రారంభం చేస్తామని తెలిపారు. ఇళ్ల స్థలాలు లేని పేదాలకు భూములు మంజూరు చేయాలని కోరారు.

అంతకు ముందు 40 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రోహిబిష్ అండ్ ఎక్సైజ్ కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం రోడ్డు సేఫ్టీ ర్యాలీని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

చర్చల పేరుతో సమ్మె విచ్చిన్నం

- డిమాండ్లు పరిష్కరించకుండా సమ్మె విరమణపై ఎస్ఎస్ఏ ఉద్యోగుల ఆగ్రహం
- నాయకుల ఏకపక్ష నిర్ణయంమంటూ అసహనం



ఉద్యోగులు సమ్మె విరమించడంతో బోసిపోయిన టెంటు

నవతెలంగాణ-బోధన్

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాలని కోరుతూ 25 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చి రోజంతా సమ్మెలో కూర్చున్నారు. చివరికి ప్రభుత్వానికి మనసు కరుగుతుందేమోనని వారి పిల్లలతో సైతం దీక్ష శిబిరంలో కూర్చున్నారు. నెల రోజుల ఉద్యమంలో ఏనాడు అలసిపోలేదు. న్యాయమైన డిమాండ్ల సాధనే లక్ష్యంతో సమ్మె చేపట్టారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. కానీ చివరకు డిమాండ్లు నెరవేర కుండానే సమ్మె విరమింపజేశారని నాయకులపై సమగ్ర శిక్ష ఉద్యోగులు అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని పీసీసీ అధ్యక్ష హెూదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన సందర్భంగా ఇచ్చిన హామీని అమలును ప్రస్తావిస్తున్నారు.

చర్చల పేరుతో సమ్మె విచ్చిన్నం

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 960 మంది సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో 600 మంది సమ్మెలో కూర్చున్నారు. మిగతా నాన్ టీచింగ్ సిబ్బంది ఉన్నారు. అయితే సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టినప్పటి నుంచి కొంతమంది సమ్మె విచ్చినానికి కుట్రలు చేశారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అయినా ఉద్యోగులు బెదరలేదు. ఈ క్రమంలో ప్రభుత్వ పెద్దలతో పలుమార్లు ఎస్ఎస్ఏ ఉద్యోగుల నాయకులతో చర్చలు జరిపారు. చర్చలు ఫలించకపో వడంతో సమ్మె కొనసాగిం చారు.అయితే సోమవారం సాయంత్రం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో నాయకులు తమ డిమాండ్ల పరిష్కారంపై చర్చలు జరిపారు. ఆ చర్చలలో ఆర్థికేతర డిమాండ్లను ప్రస్తుతం పరిష్కరి స్తామని, మిగతా డిమాండ్లను 3 నెలల తర్వాత త్రిమేన్ కమిటీలో చర్చించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కావున సమ్మె విరమించి విధులకు హాజరుకావాలని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాల నేతలను సూచించారు. ఆయన హామీతో సమ్మె విరమి స్తున్నట్లు రాష్ట్ర కమిటీ నాయకులు సోమవారం రాత్రి ప్రకటించారు. ప్రభుత్వం హెచ్చరికలతో ఇప్పటికే కొంతమంది కేజీబీవీ ఉద్యోగులు విధులలో చేరడంతో ముంచుకొస్తున్న ప్రమాదాన్ని గ్రహించి తాత్కాలికంగా సమ్మె విరమించారు. కాగా సమ్మె విరమించడంపై పలువురు ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఇదే విషయంపై యూనియన్ వాట్సప్ గ్రూప్‌లో తమ అభిప్రాయాలను బాహటంగానే వ్యక్తపరిచారు. ఇన్ని రోజులు ఎంతో కష్టపడి సమ్మె కొనసాగించామని, ప్రభుత్వం తమ డిమాండ్ నెరవేర్చే వరకూ సమ్మె కొనసాగిస్తే బాగుండేదని పలువురు పేర్కొన్నారు. దీంతో ఎలాంటి ప్రలోభాలకు లొంగలేదని రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సోషల్ మీడియా ద్వారా తెలిపారు.



సమ్మె విరమించినట్టు పత్రం అందజేస్తున్న సర్వశిక్ష ఉద్యోగులు

సమ్మె విరమణ జీర్ణించుకోలేని ఉద్యోగులు

ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగుల ఏ డిమాండ్లను కూడా పరిష్కరించకుండా సమ్మె విరమణ చేయించడంతో ఎస్ఎస్ఏ ఉద్యోగులు జీర్ణించుకోలేక పోతున్నారు. 25 రోజుల పాటు సమ్మె చేసి ఏం లాభమని మనోవేదనకు గురవుతున్నారు. తమ డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిద్దా మంటూ నాయకులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఏదేమైనా ఉద్యోగులు నిరాశతోనే మంగళవారం విధులలో జాయిన్ అయ్యారు.

11న గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ , మానవ హక్కుల వేదిక నాయకులు గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభను ఈనెల 11న నిర్వహించనున్నట్టు ట్రస్టీ ప్రతినిధి డా.రామోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ఖలీల్వాడిలో గొర్రెపాటి మాధవరావు గారి సంస్మరణ సభ పోస్టర్లను జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. గొర్రెపాటి మాధవరావు శాస్త్రీయ దృక్పథంతో ప్రతి సమస్యను లోతుగా అధ్యయనం చేసేవారని, ప్రజల హక్కులు హరించబడినప్పుడల్లా మాధవరావు ప్రజల తరుపున గొంతుకై నిలిచాడని, ఆయన మరణించడం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు. 11వ తేదీనా ఎల్లమ్మగుట్టలో సంస్మరణ సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు ఆకుల పాపయ్య, లావు వీరయ్య, బి నాగభూషణం, కొట్టే గంగాధర్, గొంట్యాల రమేష్, జి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-భీంగల్‌రూరల్


మాట్లాడుతున్న ఎంపీడీవో

మండలంలోని బాచన్ పల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్, యూపీఎస్, అంగన్వాడి స్కూళ్లను ఎంపీడీవో సంతోష్‌కుమార్ మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు సబ్జెక్టుల పైన ఒక్కొక్కరిని పిలిచి ప్రశ్నలు అడిగి జవాబులను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సదుపాయాల పరిశీలించారు. పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను, పాఠశాలలోని టాయిలెట్లు, భోజన శాల, కిచెన్ ఏరియాను పరిశీలించారు. తరగతి గదులను తనిఖీ చేసి ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను ఎంపీడీవో పరీక్షించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించి, విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చి దిద్దే దిశగా అధ్యాపకులు చూడాలని అన్నారు.

వైద్యుల, సిబ్బంది నిర్లక్ష్యంతో

బస్తీదవాఖానాలో వైద్యం అందడంలేదు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- ప్రభుత్వ స్కూల్, బస్తీ దవాఖానా తనిఖీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

34వ డివిజన్ మిర్చి కాంపౌండ్‌లోని యుపిఎస్ పాఠశాలను, బస్తీ దవాఖానను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ .. యుపిఎస్ పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు ఉన్న మౌలిక సౌకర్యాలు అన్ని ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య 40 మాత్రమే ఉందని తెలిపారు. సరైన విద్య అందించకపోవడమే కారణం అని అన్నారు. విద్య సంవత్సరం మొదలై ఏడు నెలలు పూర్తి కావొస్తున్నా మిర్చి కాంపౌండ్ లోని యుపిఎస్, ఉర్దూ పాఠశాలలో విద్య ప్రాథమిక దశలోనే ఉందని మండిపడ్డారు. ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు నాలుగు రోజుల నుండి రావడం లేదని, ఆమెకు బదులు వేరే టీచర్‌ని పెట్టి నడిపిస్తు పాఠశాలకు రాని విద్యార్థులు వచ్చినట్లు రిజిస్టర్‌లో హాజరు వేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా విద్యశాఖ అధికారి(డీఈఓ)తో వెంటనే ఎమ్మెల్యే మాట్లాడి ఉర్దూ టీచర్ పైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యసంవత్సరానికి మిర్చి కాంపౌండ్ పాఠశాలను మోడల్ స్కూల్‌గా తీర్చి దిద్దేలా చర్యలు తీసుకుంటామని అన్నారు, ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో విద్య నేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించే విదంగా తల్లితండ్రుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. బస్తీ దవాఖానాలో సకల వసతులు ఉన్నప్పటికీ డాక్టర్, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల బస్తీ ప్రజలకు వైద్యం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టర్‌లో మాత్రం రోజు 70 నుండి 80 మంది వస్తున్నట్లు రికార్డు మెయింటైన్ చేస్తున్న అందులో స్వయంగా ఒక ఇద్దరికీ కాల్ చేసి ఎమ్మెల్యే మాట్లాడగా వారు నిజామాబాద్ వాసులం కాదని జవాబు ఇచ్చారన్నారు. దవాఖానకు వచ్చే రోగులను కనీసం పట్టించుకోకుండా, మందులు ఇవ్వకుండా, ఎటువంటి చెకప్‌లు నిర్వహించకుండా తమ విధులను నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారి డిఎంఅండ్ హెచ్‌ఓని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించారు. అలాగే డివిజన్‌లో పర్యటించి ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ కల్పన మల్లేష్ గుప్తా, డివిజన్ బీజేపీ నాయకులు పవన్ ముందడ, (పండు) బంటు ప్రవీణ్, తారక్ వేణు, వనిత, సురేష్, నాయకులు పాల్గొన్నారు.


వైద్యుల పనితీరుపై డీఎంహెచ్‌వోతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

చైనా మాంజా అమ్మినా, వాడినా కఠిన శిక్ష

నవతెలంగాణ-మోపాల్

సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, పతంగుల వల్ల పర్యావరణం పక్షులకు ఎటువంటి హాని జరగకుండా చూడాలని అటవీ శాఖ బీట్ ఆఫీసర్ సంయుక్త మంగళవారం తెలిపారు. గాలిపటాలు ఎగరవేయడానికి కేవలం కాటన్ దారం మాత్రమే వాడాలని చైనా మాంజదారం వాడకూడదని అన్నారు. ఎవరైనా సరఫరా చేసినా అమ్మిన వారికి పదివేల రూపాయల జరిమానా, జైలు శిక్ష కూడా విధిస్తామని ఆమె తెలిపారు. పండుగని సంతోషంగా జరుపుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని అన్నారు. వీలైతే అందరు ప్రతి పండగ రోజున ఒక మొక్క నాటుతూ పర్యావరణాన్ని కాపాడాలని, భావితరాలకు మనమిచ్చే నిజమైన సంపద వృక్ష సంపదనే అని ఆమె తెలిపారు.

ఆలూరు పాఠశాలకు డ్యూయల్ డెస్క్ బెంచ్‌ల వితరణ


పాఠశాలకు అందజేసిన డ్యూయల్ డెస్క్ బెంచ్‌లు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు సుమారు 75 వేల రూపాయల డ్యూయల్ డెస్కులను బెంచ్‌లను విద్యాదాత ఏనుగు దయానంద రెడ్డి విరాళంగా అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కే. మురళి అధ్యక్షతన, గ్రామాభివృద్ధి కమిటీ, వివిధ పార్టీల నాయకులు. మంగళవారం కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు. ఎంఈఓ నరేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. దయానంద రెడ్డి సుమారు 22 కోట్ల రూపాయలతో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్లు, సైన్స్ లేబుళ్ళు, డ్యూయల్ డెస్కులు వంటి వాటిని ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. తమ గ్రామ పాఠశాలకు ఇంతటి సహాయం అందించిన దయానంద రెడ్డి దాతృత్వాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. తన సొంత గ్రామమైన ఆలూరుకు డ్యూయల్ డిస్కులు ఇప్పించడంలో కృషి చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేల్పూర్ శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ జైడి రాజ్ కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో పి .డి. రాజేష్ , వీడిసి అధ్యక్షులు ముత్యంరెడ్డి, నాయకులు కళ్లెం మోహన్, కుమ్మరి మల్లేష్, దుమ్మాజీ శ్రీనివాస్, మూలాకిడి శ్రీనివాస్, ముక్కెర విజయ్, డాక్టర్ అరుణ్,డాక్టర్ అరుణ్, నవనీత్, పాఠశాల ఉపాధ్యాయులు, సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం


అవగాహన కల్పించిన సహచట్టం జోనల్ ప్రధాన కార్యదర్శి నర్సయ్య

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న అధ్యక్షతన సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జోనల్ ప్రధాన కార్యదర్శి పరంకుశం నరసయ్య, జోనల్ ఉపాధ్యక్షులు యండి సాబీర్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరంకుశం నర్సయ్య మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టాన్ని 2005 సంవత్సరంలో పార్లమెంట్‌లో ఆమోదం చేశారని తెలిపారు. ఈ చట్టం ఒక బ్రహ్మాస్త్రం అని, మనకు కావాల్సిన ఎలాంటి సమాచారం అయినా సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ శాఖల నుండి పొందవచ్చు అని తెలిపారు. ప్రజలతో ఎన్నుకున్న నాయకులు తమ పరిపాలనను పారదర్శకంగా, జవాబుదారీతనంగా ఉండే విధంగా నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీల అరెస్టు

నవతెలంగాణ-ఆర్మూర్

సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషన్ పెంచిన రెట్లను అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఏడు రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న హమాలీ యూనియన్ నాయకులను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆరెపల్లి సాయిలు మాట్లాడుతూ .. పెంచిన హమాలీ రేట్లను అమలు చేయాలని కోరుతూ సమ్మెకు దిగిన హమాలీలను, హమాలి నాయకులను అక్రమ అరెస్ట్ చేయడం సరైనది కాదని అన్నారు. తక్షణమే పెంచిన రెట్లను అమలు చేయాలనీ కోరారు.. పోలీసులు ఆరెపల్లి సాయిలుతో పాటు హమలీలను అరెస్ట్ చేసి పట్టణ పోలిస్టేషన్‌కు తరలించారు. పోలిస్టేషన్ ముందు ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మౌలానా, శ్రీకాంత్, మాదరి నరేష్. దుర్గం, రాజేందర్, శ్రీను, రహీం, పేరోజ్. పరశు రామ్. కిష్టయ్య. మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన గ్రామశాఖ అధ్యక్షుడు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిజామాబాద్ పార్లమెంటరీ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మండలంలోని నారాయణపేట గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమ రాజేందర్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జక్రాన్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు భాషా భాయ్, రాజేందర్ ఉన్నారు

సాండ్ ఆర్టిస్ట్ మనోజ్‌కు ప్రశంసలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

సాండ్ ఆర్టిస్ట్ మనోజ్ కుమార్‌కు రామకృష్ణ మఠం అధ్యక్షులు బోదమయానంద స్వామి, అప్పల ప్రసాద్ ప్రశంసించారు. మంగళవారం కోటగిరి మండలంలో వివేకానంద స్కూల్ నందు వివేకానంద స్వామి విగ్రహ ప్రతిష్టాపకు ముఖ్యఅతిథిగా రామకృష్ణ మఠం ప్రెసిడెంట్ బోదమయానంద స్వామి, అప్పల ప్రసాద్ లు హాజరైనారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సాండ్ ఆర్టిస్ట్ మనోజ్ కుమార్ వివేకానంద ప్రతిమను సాండ్‌తో చిత్రీకరించారు వాటిని చూసి వారు ప్రశంసించారు. సాండ్ ఆర్ట్ స్పెషల్ ప్రోగ్రాంగా నిర్వహించారు. అందులో సాండ్ ఆర్టిస్ట్, టైక్వాండో కార్యదర్శి మనోజ్ కుమార్ చిత్రీకరించిన స్టాండర్డ్ కళ్లకు కట్టే విధంగా కనిపించిందని అక్కడి ప్రజలు ప్రశంసించారు.


ముప్కాల్: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో, యూటీఎఫ్ నాయకులు


బాల్కొండ: యుటీఎఫ్ డైరీ ఆవిష్కరిస్తున్న ఎంఈవో, నాయకులు

టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ముప్కాల్/బాల్కొండ

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 'టిఎస్ యూటీఎఫ్' 2025-క్యాలెండర్, డైరీలను మండల విద్యాధికారి జక్కుల రవికుమార్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం రవి కుమార్ మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, విద్యారంగ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అనంతరం ఎంఈవోకు టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓ.రమేష్, మండల ఉపాధ్యాయులు ఏ.రఘు, గంగాధర్, ప్రభాకర్, నర్సయ్య చంద్రశేఖర్, గంగాధర్, సాయిలు, రాజేశ్వర్, టిఎస్ యూటీఎఫ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్)నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను మంగళవారం బాల్కొండ మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మండల విద్యాశాఖ అధికారిని శాలువాతో సన్మానించి క్యాలెండర్,డైరీ ని అందజేశారు. కార్యక్రమంలో టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ రమేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు బోయడ నర్సయ్య, శేఖర్, ప్రభాకర్, రఘు, సాయిలు, గంగాధర్, సంఘ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.


ఎన్నికైన మండల కమిటీతో జిల్లా నాయకులు

మాదిగల మహాసభకు డప్పులతో తరలిరావాలి

నవతెలంగాణ-మాక్లూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు ఫిబ్రవరి 7న నిర్వహించే లక్షల డప్పులు వేల గొంతుకల "మహా సభను" విజయవంతం చేయాలని, చలో హైదరాబాద్ కార్యక్రమానికి మాదిగలంతా ప్రతి ఒక్కరు డప్పులతో తరలి రావాలని ఎంఆర్పిఎస్ నూతన మండల కమిటీ అధ్యక్షులుగా పంగరి చిరంజీవి కోరారు. మాక్లూర్ మండల ఇన్చార్జి గుమ్ముట్టు పద్మ మాదిగ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్పీఎస్ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పంగారి చిరంజీవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి మాదిగ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ అమలు చేయాలని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు ఇచ్చిందనీ గుర్తు చేశారు. కాగా ఉపాధ్యక్షులు కంఠం రమేష్, మగ్గిడి నర్సయ్య మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి ఉల్లెంగ లక్ష్మణ్, మండల కార్యదర్శి నందిగం సంతోష్ మాదిగను ఎన్నుకొన్నారు.

ఎంఎస్‌పి మండల కమిటీ అధ్యక్షులు గుడ్డోళ్ల భాస్కర్ మాదిగ, ఉపాధ్యక్షులు నిమ్మల రవి, పెండ ఆనంద్, అక్కనపల్లి రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి దేవుని వల్ల కాశీరామ్, కార్యదర్శి అమ్రాద్ ఒడ్డెన్న, సలహాదారులుగా దర్గాల సాయిలు, తెడ్డు శేఖర్, బాబు, ఇందూర్ ఒడ్డెన్నను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం జాతీయ నాయకురాలు యమున, సత్తెక్క, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారి భూమయ్య మాదిగ, మహిళా నాయకురాలు సుధా, తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షల 50వేలు పట్టివేత

- ఐటి అధికారులకు అప్పగింత

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రం నుండి దుబ్బాక వెళ్లే రహదారిపై మంగళవారం ఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో కలిసి హనాలు తనిఖీ చేస్తుండగా నమ్మదగ్గ సమాచారం మేరకు అదే దారినుండ వాడి గ్రామానికి చెందిన కట్ట అరుణ్, సీతాయ్‌పేట్ గ్రామానికి చెందిన ఇందాపురం సాయిలు బైక్ పైన పారిపోతుండగా అనుమానం వచ్చి వాళ్ళ దగ్గర చెక్ చేశారు. వారి దగ్గర ఉన్న సంచిలో పది లక్షల యాభై వేల రూపాయలు నగదు కనిపించాయి. ఈ డబ్బు ఎక్కడివి అని వారిని అడుగగా పొంతన లేని సమాధానాలు చెప్పారని, అలాగే ఆ డబ్బు కు సంబందించిన ఎటువంటి రసీదులు లేవు. ఈ డబ్బు ను కోరుట్ల కి చెందినా శ్రీనివాస్ అనే వ్యక్తి ఇచ్చినట్టు తెలిపారు. సమక్షంలో పంచనామా నిర్వహించి డబ్బును పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అనంతరం తదుపరి చర్య నిమిత్తం ఇన్కమ్ టాక్స్ అధికారులకు అప్పగించినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మండలంలో హుండీ దందా జోరుగా సాగుతుందని గతనెలలో నవతెలంగాణ దినపత్రికలో ప్రచురించింది. పట్టు బడిన సొత్తు హుండీకి చెందినదా! లేక మరేదైనా అనే కోణంలో పోలీసులు చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

- ఓబిసి మోర్చా నాయకుల డిమాండ్
- తహసీల్దార్లకు వినతి

నవతెలంగాణ-ఆర్మూర్/నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షులు బాసెట్టి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.... ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో బీసీలకు అన్ని రకాల న్యాయం చేస్తానని మాట ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ ప్రజా గణన చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని, బీసీలకు న్యాయంగా ఇవ్వవలసిన రిజర్వేషన్ల స్థాయి 42 నుండి 62 శాతం వరకు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తూ ఉన్నారని, బీసీ ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే రిజర్వేషన్లు కల్పించి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి బీసీ చేతి వృత్తి వాళ్లకు పని కల్పించడమే కాకుండా వారి పిల్లలకు బంగారు భవిష్యత్తు కోసం విద్యకోసం పది లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని, వారి సంక్షేమ నిధికి 20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

లేకుంటే తెలంగాణ శాసనసభను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్, కార్యదర్శి మిర్యాల్కర్ కిరణ్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ఉదయ్ గౌడ్, కార్యదర్శి దక్షిణమూర్తి, ఓబీసీ మోర్చ పట్టణ ప్రధాన కార్యదర్శి బట్టు రాము, ఉపాధ్యక్షులు పోహార్ నవీన్ దాసరి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ:కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌పై సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నోరు మెదపలేదని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ వెంటనే అమలుపర్చాలని తహసీల్దార్ కార్యాలయం వద్ద బీసీల సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాదాసు స్వామి యాదవ్ పాల్గొన్నారు. దక్షిణ మండల తహసీల్దార్, ఉత్తర మండల తహసీల్దార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి సంవత్సరం 20వేల కోట్ల బడ్జెట్ బీసీలకు కేటాయిస్తామన్న హామీ అమలు కాలేదన్నారు. గత సంవత్సరం 20వేల కోట్లు ఈ సంవత్సరం 20వేల కోట్ల మొతం 40వేల కోట్లు రూపాయలు ఈ బడ్జెట్‌లో ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వాగ్దానాలను అమలుపరచకుంటే బీసీలందరిని ఏకతాటిపై తీసుకువచ్చి పోరాటం చేస్తాం అని తెలిపారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరు నాగరాజు, అర్బన్ అసంబ్లీ కన్వీనర్ దుద్దోల్ల గిరిబాబు, కార్పొరేట్ మెట్టు విజయ్, మండల అధ్యక్షులు మరెడ్డి సురేష్, చిన్నాకరి నరేష్, పట్టేవార్ మారుతీ,రాజకుమార్,నగర నాయకులు గడ్డం రాజు, ముత్యాలు, రంజిత్, గణేష్, వినోద్, శ్రీను,విజయ్, ఓబీసీ నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు జిల్లాలో ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించనున్నామని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ మైనారిటీల సంక్షేమ శాఖ హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలు గ్రూప్ -1 ప్రిలిమ్స్, గ్రూప్ -2, గ్రూప్ -3, గ్రూప్ -4 పరీక్షల కోసం కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ పోటీ పరీక్షలు, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షలు ఆన్లైన్ ద్వారా డిగ్రీ పూర్తి చేసుకున్న మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఉచిత శిక్షణ నాలుగు నెలలు ఇవ్వబడునని తెలిపారు. కావున అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు బౌద్ధులు, జైనులు, పార్సికులు) తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, డిగ్రీ మార్క్స్ మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు(2) జనవరి-16 వ తేదీ లోపు సంప్రదించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం, నిజామాబాద్ జిల్లా, కొత్త కలెక్టరేట్ 2వ అంతస్తు రూమ్ నెం.221 ఫోన్ నెం: 9700351786 కు సంప్రదించాలని తెలిపారు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఇంటింటా విరాళాలు సేకరించిన సీపీఐ(ఎం)


విరాళాలు సేకరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

సీపిఐ(ఎం) రాష్ట్ర మహాసభల జయప్రదానికి ఇంటింటికి విరాళాల సేకరణ చేస్తున్నట్టు జిల్లా సీనియర్ నాయకులు పెద్ది వెంకట్ రాములు అన్నారు. పట్టణంలోని సుందరయ్య కాలనీలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభ ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభల జయప్రదానికి ఇంటింటికి తిరుగుతూ విరాళాలు సేకరించడం జరిగిందని తెలిపారు.ఈ మహాసభల జయప్రదానికి వ్యాపారవేత్తలు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ఆర్థికంగా సహకరించాలని కోరారు. పార్టీ ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తుందని, ప్రజా సమస్యలపై నిరంతరం ఆందోళన నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా ఆందోళన పోరాటాల నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాల నిర్వహించటానికి ఆర్థికంగా సాయ సహకారాలు అందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, జిల్లా కమిటి సభ్యులు కొండ గంగాధర్, డివిజన్ కమిటీ సభ్యులు టి భూమన్న, బొర్రా నాగరాజు, నవిద్, సైదా బేగం, విట్టల్, కుంత బాయ్, మస్రద్ బేగం, కోకటి సునీత, తదితరులు పాల్గొన్నారు.

వంట పాత్రలను శుభ్రంగా కడగాలి

- ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మధ్యాహ్న భోజనం తయారు చేసే ముందు తప్పనిసరిగా వంట పాత్రలను శుభ్రంగా కడగాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని అమీర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం పూర్తయిన తర్వాత వంట పాత్రలను శుభ్రంగా కడిగి ఉంచాలని, వంట చేసే ముందు మరోసారి వాటిని శుభ్రంగా కడగాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను ఆయన తనిఖీ చేశారు. శుభ్రమైన వాతావరణంలో కలుషితం కాకుండా మధ్యాహ్న భోజనాన్ని సిద్ధం చేయాలని నిర్వహకులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం శుభ్రతతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థులతో కలిసి ఎంపీడీవో మధ్యాహ్న భోజనాన్ని చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు. తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నలుగురు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్కు భూమేశ్వర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి చెక్కులు మంజూరు కావడంతో అందజేశామన్నారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గద్దల రమేష్, రాజేందర్ పాల్గొన్నారు..

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-దోమకొండ

మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబంలోని ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకోవడానికి కల్యాణలక్ష్మి చెక్కులను మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సంజయ్ రావు, డిప్యూటీ తహసీల్దార్ రేఖ, బిజెపి మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు మనోజ్, నాయకులు రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-రామారెడ్డి


అన్నదానంలో పాల్గొన్న దృశ్యం

మండలంలోని ఇస్సన్నపల్లి (రామారెడ్డి)లో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం సింధూర పూజలు నిర్వహించారు. మూలభావి నుంచి నీరుతెచ్చి ఆలయాన్ని శుభ్రం చేసి, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ప్రభు, సిబ్బంది లక్ష్మణ్, పూజారులు శ్రీనివాస్ శర్మ, మనీష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తా

- జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు
- కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం


మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ


ప్రమాణస్వీకారం చేస్తున్న పాలకవర్గం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మార్కెట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కామారెడ్డి పట్టణంలో మంగళవారం గాంధీగంజ్‌లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నియామకమైన వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ధర్మగొని లక్ష్మీరాజ గౌడ్, వైస్ చైర్మన్ బ్రహ్మానందరెడ్డితో పాటు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కొత్తగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వివరించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపునిచ్చి పదవులు ఇచ్చి గౌరవిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని రైతులకు మౌలిక సౌకర్యాలను మెరుగుపరచడానికి, రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి ప్రభుత్వ నిధులను మంజూరు చేయడానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతుల రుణమాఫీ అమలు చేసి తీరుతామన్నారు. సంక్రాంతి నుంచి రైతు భరోసా అందివ్వనున్నట్టు తెలిపారు. కేటీఆర్ ముఖ్యమంత్రిని అగౌరపరిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబద్దాలతో బదనాం చేయాలనుకుంటున్నాడని మండిపడ్డారు. అనంతరం ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. పదవులు అలంకార ప్రాయం కావొద్దని, రైతుల శ్రేయస్సు కోసం కష్టపడాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారం దిశగా ఎదగాలని, కరీంనగర్‌లో ముల్కనూర్ సొసైటీని పాలకవర్గం సందర్శించాలని, అక్కడి విధానాలను ఇక్కడ అమలు చేసి ప్రగతి పథంలో ముందుకు సాగాలన్నారు. ప్రతిపక్షాలు రకరకాల విమర్శలు చేస్తున్నాయని, అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమని నమ్మే ప్రమాదం ఉందన్నారు. నాటి పాలకులు చేసిన 8 లక్షల కోట్ల అప్పు ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి 10 శాతం వడ్డీ చొప్పున 6500 కోట్లు నెలకు వడ్డీ కడుతున్నామని తెలిపారు. దుర్భర పరిస్థితుల్లో కూడా ప్రతి మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. ఆరు గ్యారెంటీలో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నామని వివరించారు. నాడు దండిగా ఆదాయం ఉండి కూడా కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ప్రజా స్వామ్యానికి పాతర వేశారని తెలిపారు. నాడు ప్రగతి భవన్ వెళ్లడానికి వెళ్తే గేట్లు బంద్ చేసేవారని, మహాత్ముల విగ్రహాలను పెట్టడం గొప్ప కాదు.. వాళ్లను గౌరవించుకోవడం గొప్ప అని అన్నారు. అంబేద్కర్‌కు ఒక్క రోజైనా దండ వేయలేదన్నారు. కామారెడ్డి పెద్ద చెరువుకు సంబంధించి టూరిజంగా మార్చేలా అభివృద్ధి చేయనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, నాయకులు గోనే శ్రీనివాస్, కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రజలకు వివరించండి

- కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు తూర్పు రాజు


మాట్లాడుతున్న తూర్పు రాజు

నవతెలంగాణ-గాంధారి

అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు తూర్పు రాజు అన్నారు. మంగళవారం మండలంలోని గుర్జల్ ఎంపీటీసీ పరిధిలోని గాంధారి మండల కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో జువ్వాడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు తూర్పు రాజు మాట్లాడుతూ.. నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజవర్గంలోని చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ప్రజలను, కార్యకర్తలను చైతన్య పరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల కో అర్డినేషన్ కమిటీ సభ్యులు తూర్పు రాజులు, లైని రమేశ్, నీల రవి, సంగని బాబా, బొమ్మని బాలు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో తరగతులు పున:ప్రారంభం

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో తరగతులు మంగళవారం పున: ప్రారంభమయ్యాయి. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు గత 28 రోజుల నుంచి సమ్మె చేపట్టారు. సమస్యలు పరిష్కరిస్తామన్న హామీతో సమ్మె విరమించి విధుల్లో చేరారు. తమకు యథావిధిగా విద్యాబోధన జరుగుతోందని విద్యార్థినిలు ఉత్సహంతో పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు.

సమాజంలో మీడియా పాత్ర కీలకం

- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణలో తహసీల్దార్


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-భిక్కనూర్(రాజంపేట్)

సమాజంలో మీడియా పాత్ర కీలకమైనదని రాజంపేట్ తహసీల్దార్ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మీడియా వారధిగా ఉంటు నిజాలను నిర్భయంగా రాయాలన్నారు. ప్రజా సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ కీలకపాత్ర పోషించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ ఉమ్మడి జిల్లా మేనేజర్ సురేష్, కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ నరేష్, విలేకరులు మోహన్, శ్యాంసుందర్, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

నవతెలంగాణ-దోమకొండ


మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి ఆదేశాల మేరకు గ్రామాలలో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య లేకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్యంపైన దృష్టి పెట్టాలని.. తడి, పొడి చెత్తను సేకరించాలని, ఎలాంటి వ్యాధులు రాకుండా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సక్రమంగా సమయానికి గ్రామ పంచాయతీలలో విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, ఇంటి పన్నులు 100శాతం ఈనెల వరకు వసూలు చేయాలన్నారు. నర్సరీలలో ప్రజలకు అవసరమున్న మొక్కలను పెంచాలని, రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీరుపోసి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జ్యోతి, తహసీల్దార్ సంజయ్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ రేఖ, ఏఈ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు అంజయ్య, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ యువకుడు మృతి

- శోకసంద్రంలో తండా వాసులు


యువకుడి అంత్యక్రియల్లో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని చావుని తాండకు చెందిన బశ్శి మధు సింగ్ (29) అనే యువకుడు గతేడాది డిసెంబర్ 15న తన ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆయన కుటుంబ సభ్యులు చికిత్స కోసం నిజామాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందినా.. ఆరోగ్యం మెరుగుకాకపోవడంతో సోమవారం ఇంటికి తీసుకువచ్చారు. పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం మరణించాడు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న బంధుమిత్రులు, స్నేహితులు కన్నీరుమున్నీరయ్యారు.

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రికి ఘన సన్మానం

నవతెలంగాణ-పిట్లం


మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్‌కు వివేకానంద కరస్పాండెంట్ ఎనుగండ్ల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం బాన్సువాడ డివిజన్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేయుచున్న సందర్భంలో మండల కేంద్రంలో గల నేషనల్ హైవే బాన్సువాడ చౌరస్తాలో గల వివేకానంద పాఠశాల విద్యార్థుల, సిబ్బందితో కాసేపు ముచ్చటించి విద్య ప్రమాణాల గురించి అడిగి తెలుసుకుని ప్రశం సించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, హస్నాపూర్ భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి


రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎన్నికల్లో మోసపూరిత హామీలను ఇచ్చి, ప్రజలను వంచించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలను మోసం చేసిందని మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రూ.15000 రైతుబంధు అందజేస్తామని రూ.12000 అందజేస్తామని ప్రకటించటం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు అవుతున్నా.. రైతులకు చేసిందేమీ లేదని ఆరోపించారు. రైతు రుణమాఫీకి కొర్రీలు పెడుతూ 40 శాతం రుణమాఫీ మాత్రమే చేశారని అన్నారు. ఒక కోటి యాభై లక్షల ఎకరాల ఆయకట్టును, కాంగ్రెస్ ప్రభుత్వం 70 లక్షల ఎకరాలకు తగ్గిస్తుందని అన్నారు. ప్రతి పంటకూ రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వని యెడల కాంగ్రెస్ ప్రజాప్రతి నిధులను, కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వబోమని హెచ్చరించారు. కెసిఆర్‌ను దూరం చేసుకున్నందుకు ప్రజలు బాధపడు తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సలావత్ బుచ్చిరెడ్డి, గ్రామ అధ్యక్షులు బానూరి నర్సారెడ్డి, యూత్ మండలాధ్యక్షులు రవీందర్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రావు, రాజాగౌడ్, పడిగల శ్రీనివాస్, కడెం శ్రీకాంత్, కర్రెం బాలరాజు, గజ్జల శంకర్, తోట లింగం, పోతునూరి ప్రసాద్, జంగం లింగం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్లకు దూరంగా ఖాళీ ప్రదేశాల్లో పతంగులు ఎగరవేయాలి

- కామారెడ్డి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కామారెడ్డి

విద్యుత్ లైన్లకు దూరంగా ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే పతంగులు ఎగురవేయాలని కామారెడ్డి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఒక వేళ విద్యుత్ లైన్ల వద్ద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పతంగులు ఎగురవేస్తే ఆ పతంగుల మాంజాలు విద్యుత్ లైన్లపై, ట్రాన్స్‌ఫార్మర్లపై పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల విద్యుత్ లైన్లు లేని బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే ఎగరవేసి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలు పలు జాగ్రత్తలు పాటిస్తూ పతంగులు ఎగురవేసి తమ పండుగను మరింత సంతోషమయం చేసుకోవాలని విద్యుత్ వినియోగదారులను కోరారు. ఖాళీ ప్రదేశాల్లో, విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా మైదానాల్లో మాత్రమే పతంగులు ఎగురవేయాలని సూచించారు.

కార్మికులను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

రాష్ట్ర కమిషనర్‌తో కుదిరిన రేట్లు ఒప్పందం జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లై కార్మికులు మంగళవారం ఏడవ రోజున ఏఎంసి పాయింట్ వద్ద లారీలను అడ్డగించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో పోలీసులు కార్మికులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్మికులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరారు.

బస్సు డిపో ఏర్పాటు చేయాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవించిన జుక్కల్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్


పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో పూర్తిగా వెనుకబడిన జుక్కల్ నియో జకవర్గంలో బస్సు డిపో ఏర్పాటు కోసం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యా ద పూర్వకంగా కలిశారు. పలు అభివృద్ధి పనుల మంజూరు కోసం విజ్ఞప్తి చేశారు. బస్సు డిపో ఏర్పాటుతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని మంత్రికి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

గ్రామ సంఘం ఉప విధులపై శిక్షణ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం మండల సమాఖ్య ప్రతినిధులకు 1995 మ్యాక్స్ చట్టం ప్రకారం మార్పు చేయబడిన నిబంధనలు, ఉప విధులపై అవగాహన కల్పించినట్టు ఏపిఎం జగదీష్ తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు, వివిధ గ్రామాల అధ్యక్షులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఆర్.బి.ఎస్.కె ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించినట్లు డాక్టర్ విజయ భాస్కర్ తెలిపారు. ఎనీమియా ముక్తి భారత్‌లో భాగంగా ఈ పాఠశాలలో 175 మంది బాలికలకు రక్తహీనత పరీక్షలను నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. రక్తహీనత కలిగిన విద్యార్థులను గుర్తించి వారికి మందులను ఉచితంగా అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల నిర్వాహకురాలు శ్యామల, ఆరోగ్య కార్యకర్త మంజుల, అకౌంటెంట్ సుజాత, ఆర్‌బిఎస్‌కె ఏఎన్‌ఎం పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆశా డే సందర్భంగా అవగాహనా సదస్సు

నవతెలంగాణ-రామారెడ్డి

మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆశాల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా సాధికారిక సిబ్బంది శారద జెండర్ స్పెషలిస్ట్ ఆశాలకు, బాలింతలకు, మహిళలకు అవగాహన కల్పించారు. బేటీ బచావో, బేటీ పడావో, స్త్రీ పురుషుల వివక్షతపై, గృహహింస, పని ప్రదేశంలో లైంగిక వేధింపులు, గర్భ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కల్పించారు. స్త్రీలు ఏ హింసకు గురికాకూడదని మనోధైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు. ఆపదలో హెల్ప్‌లైన్ నెంబర్ 181 సఖీ సేవలు వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు సురేష్, హెచ్ఈఓ భీమ్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని ముదెల్లి గ్రామానికి చెందిన లద్దఫ్ బాబు సోమవారం చెరువులో పడి మరణించారని విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సూచనల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముదెల్లికి చేరుకుని అంత్యక్రియలకు బాధిత కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదెల్లి తాజా మాజీ సర్పంచ్ పిట్ల కళావతి లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మగౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంజయ్య, సొసైటీ డైరెక్టర్ ప్రసాద్‌రావు, సీనియర్ నాయకులు సుధాకర్‌రావు, మాజీ ఉపసర్పంచ్ తుకారాం, సీనియర్ నాయకులు పంజా సాయిలు, లద్దాఫ్ కాశిం, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సీనియర్ మేట్ల సంఘం ఏర్పాటు

నవతెలంగాణ-సదాశివనగర్



మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీలో భాగంగా సీనియర్ మెట్ల సంఘాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా మాలోత్ రమేష్ నాయక్, ఉపాధ్యక్షుడు మాలోత్ భాస్కర్, కార్యదర్శిగా గాదేపల్లి సురేష్, కోశాధికారిగా ఎం.వెంకటేశ్వర్, సభ్యులుగా బానోత్ శత్రుసింగ్, బాదావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పోచారం ఎస్సీ కాలనీలో నూతనంగా బోరు తవ్వకం


బోరు తవ్వకం పనులు చేపడుతున్న దృశ్యం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని పోచారం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో తాగునీటి ఎద్దడి ఏర్పడడంతో విషయాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే నూతన బోరు ఏర్పాటుకు ఆదేశించినట్టు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వేముల కిరణ్ తెలిపారు. అందులో భాగంగా నూతన బోర్ తవ్వకం చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలుడి వైద్యం కోసం ఆర్థికసాయం

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-బోధన్ టౌన్


నవతెలంగాణ
ఆర్థికసాయం చేసి ఆదుకోండి

బోధన్ పట్టణంలోని 16వ వార్డుకు చెందిన మల్లెపూల అభిరామ్ మెడపై గడ్డ కావడం వల్ల నిజామాబాద్ ప్రైవేట్ హాస్పిటల్‌లో రూ.60 వేలు ఖర్చవుతుందని ఇటీవలే నవతెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన పలువురు దాతలు ఆపదలో ఉన్న బాలుడి వైద్యం కోసం తమ వంతుగా రూ.45 వేలు ఆర్థికసాయం అందజేశారు. దాతలకు బాలుడి తండ్రి మల్లెపూల రాజు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాసమస్యలను వెలికితీసే పత్రిక నవతెలంగాణ

- నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ

నవతెలంగాణ-బాల్కొండ



ప్రజాసమస్యలను వెలికితీస్తూ పాఠకుల్లో ప్రత్యేక ఆదరణ సంపాదించిన పత్రిక 'నవ తెలంగాణ' అని ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన నవ తెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సమస్యలను వెలికితీయడంలో ముందుంటుందని అన్నారు. ఈసందర్భంగా నవ తెలంగాణ పత్రిక సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో సీఐ కె .శ్రీధర్ రెడ్డి, ఏఎస్సై శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి హామీతో సమ్మె విరమణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రెండు రోజుల్లో జీవో వస్తుందని సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టమైన హామీతో సమ్మెను విరమిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వై. ఓమయ్య మంగళవారం తెలిపారు. సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని సిపిఐ పార్టీ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీలు, స్వీపర్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారని అన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కార్మికుల సంబంధించిన ఫైలు సీఎం టేబుల్‌పై ఉందని రెండు రోజుల్లో సంతకం చేయించి జీవో ఇస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో పాటు సమ్మెను విరమించాలని కోరారని తెలిపారు. దీంతో సమ్మె విరమించినట్టు చెప్పారు. కార్మికులు విధులకు వెళ్లాలని కోరారు. భవిష్యత్తులో కార్మికులకు ఏ సమస్య వచ్చినా ఇదే ఐక్యతతో ఉద్యమ స్ఫూర్తితో వ్యవహరించాలని కోరారు.

ద్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి రెండు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ -నవీపేట్

పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం 5 రోజుల జైలు శిక్షను విధించినట్లు ఎస్సై వినయ్ కుమార్ మంగళవారం తెలిపారు. మద్యం సేవించి వాహనాన్ని నడిపిన శివతాండ కు చెందిన కేతావత్. సంతోష్, మద్దేపల్లికి చెందిన ఇస్లావత్. శివరాం, పోతంగల్‌కు చెందిన తోకల సంజీవ్, ముల్లంగికి చెందిన షేక్ జయినుద్దీన్ లకు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో రెండు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-మాక్లూర్

మండల పరిధిలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేస్తుండగ బోధన్‌కు చెందిన బంటు శ్రీనివాస్ మద్యం సేవించి వాహనం నడుపుతు పట్టుబడ్డాడు. పోలీసులు మంగళవారం కోర్టులో హాజరుపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

ఉరి వేసుకుని ఒకరు ఆత్మహత్య

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలో పాటిల్ దీపక్(30) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై విక్రం మంగళవారం తెలిపారు. గుజరాత్ రాష్ట్రం సూరత్ కు చెందిన దీపక్ తన కుటుంబ సభ్యులతో గత సంవత్సరం ఉపాధి నిమిత్తం మోర్తాడ్‌కు వచ్చి మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ప్రతిరోజు మద్యం సేవించి ఇంటికి రావడం భార్యతో గర్షన జరగడం జరుగుతూ ఉండేదని, గత రాత్రి భార్యతో గొడవ జరిగి జీవితంపై విరక్తి చెంది కాలనీ సమీపంలోని టేకు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి భార్య పటేల్ రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

ఒక రోజు జైలు శిక్ష

- సమయానికి మించి షాపు తెరిచి ఉన్నందుకు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని రెండవ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పూట సమయం దాటి షాప్‌ని తెరిచి ఉండడంతో ఒక వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు రెండవ పోలీస్ స్టేషన్ ఎస్సై యాసిర్ అరాఫత్ మంగళవారం తెలిపారు. హాజీ కిరాణా షాప్ అహ్మద్పుర కాలనీ యజమాని ఖలీల్‌పై కేసు నమోదు చేసి రెండవ టౌన్ పోలీసులు మంగళవారం కోర్టులో హాజరు పరిచారు. కోర్టు ఆయనకు ఒకరోజు జైలు శిక్ష విధించారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై యాసిర్ అరాఫత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ తమ దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేసి పోలీసులకు సహకరించగలరని కోరారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే అటువంటి వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు..

జెసిఐ ఇండియా ప్రెసిడెంషియల్ శిక్షణలో ఇందూర్ అధ్యక్షురాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జెసిఐ ఇండియా ప్రెసిడెంషియల్ శిక్షణలో 2025 జెసిఐ ఇందూర్ అధ్యక్షురాలు గౌతమి చంద్రశేఖర్ పాల్గొన్నారు. జనవరి 6 నుండి 8 వరకు తిరుపతి లో నిర్వహిస్తున్న జెసిఐ ఇండియా 2025 అధ్యక్షుల శిక్షణా శిబిరంలో 2025 జెసిఐ ఇందూర్ అధ్యక్షురాలు గౌతమి చంద్రశేఖర్ హాజరవుతున్నారు, ఈ శిక్షణ శిబిరంలో రెండు తెలుగు రాష్ట్రాల జోన్ 4, 12, 26 2025 కు ఎన్నుకోబడ్డ అధ్యక్షులకు బాధ్యతలతో కూడిన వివిధ అంశాలపైన పూర్వ జాతీయ అధ్యక్షులు, పూర్వ జాతీయ ఉపాధ్యక్షులు, నేషనల్ ట్రైనర్స్ అయిన శిరీష్ దండు, రజిత పూసారల, హర్షవర్ధన్‌కు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 2025 జాతీయ అధ్యక్షులు అంకుర్ జుంజున్వాల, ఉపాధ్యక్షులు సుమిత్ గోయల్, పిఆర్‌అండ్ మార్కెటింగ్ అధికారి కిరణ్ బంటు, జోన్ 4,12, 26 అధ్యక్షులు సొంతోష్, చతుర్వేది ఉట్కూరు, భారత్ పాల్గొన్నారని జెసిఐ ఇందూర్ పూర్వ అధ్యక్షులు విజయానంద్ తెలిపారు.

జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవం

నవతెలంగాణ-బోధన్‌టౌన్



బ్లాక్‌స్పాట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎక్కువ ప్రమాదాలు జరిగే ఆచన్‌పల్లి ఎక్స్ రోడ్ బ్లాక్ స్పాట్‌ను వివిధ శాఖల సమన్వయంతో సందర్శించారు. అక్కడ ప్రమాదాలు జరగకుండా ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని అధికారులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్, బోధన్ టౌన్ సిఐ వెంకట్ నారాయణ, ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, జాతీయ రహదారి ఏఈఈ సతీష్, ఐరాడ్ జిల్లా మేనేజర్ వర్షా నిహంత్ పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని వివిధ గ్రామాల్లోని పంటలను మండల వ్యవసాయాధికారి వైష్ణవ్ పరిశీలించారు.ముఖ్యంగా జొన్న పంటలో పేనుబంక తీవ్రత అధికంగా ఉన్నట్లు గమనించామన్నారు. రైతులు పేనుబంక గమనిస్తే అసిఫెట్ 75శాతం ఎస్పీ ని 1.5 గ్రాము లీటర్ నీటికి లేదా అసిటామిప్రిక్ 20శాతం ఎస్పి 0.4 గ్రాము లీటర్ నీటికీ కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఏఈఓ సాయి సచిన్, రైతులు పాల్గొన్నారు

ఉచిత నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని కిసాన్ నగర్‌లో లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. నేత్ర వైద్యురాలు డాక్టర్ ప్రవల్లిక 30 మందికి కంటి పరీక్ష నిర్వహించారు. మోతి బిందువు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు దినేష్ భాయ్ పటేల్, కార్యదర్శి ప్రసాద్, సభ్యులు వంశీ రెడ్డి, సాయికుమార్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ఆధునిక సౌకర్యాలు

- మార్కెట్‌కు వచ్చే మహిళా రైతులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తాం
- బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి



మాట్లాడుతున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

దేశంలోనే నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు ఎంతో ప్రత్యేకత ఉందని, తమ ప్రభుత్వం లో ఇందూర్ మార్కెట్ యార్డును దేశంలోని ఉత్తమమైన మార్కెట్ యార్డ్‌గా నెలకొల్పే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గాంధీ గంజ్ (పాత గంజ్), హెూల్‌సేల్ వెజిటెబుల్ మార్కెట్, శ్రద్ధానంద్ గంజ్(వ్యవసాయ మార్కెట్ యార్డ్) లను మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి, అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వేల్ఫేర్ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, మార్కెటింగ్ అధికారులు మంగళవారం పరిశీలించారు. నాయకులు వ్యవసాయ మార్కెట్ అధికారులు మార్కెట్‌క వచ్చే రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు. నిజామాబాద్‌లో పసుపు మార్కెట్ కు ప్రసిద్ధిఅని, రాష్ట్రంలో నిజామాబాద్ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అని, దానిలో మహిళ రైతులకు అధునిక సౌకర్యలు కల్పిస్తామని తెలిపారు. హెూల్ సెల్ వెజిటెబుల్ మార్కెట్‌లో అదనపు షెడ్‌ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు రాగా వాటిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన గాంధీ గంజ్ (మహ భూబ్ గంజ్)లో క్లాక్ టవర్‌తోపాటు రిటైల్ వ్యాపారులకు సకల సౌకర్యాలు కలిపిస్తామన్నారు. ఈ సంధర్భంగా పసుపు మార్కెటింగ్ ప్రచార రథాలను జండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా మార్కెట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి అధ్వర్యంలో పాలకవర్గం మాజీ మంత్రి సుధర్శన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉర్దు అకాడమీ చైర్మెన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంధలయ సంస్థ చైర్మెన్ రాజారెడ్డి, మా ర్కెట్ కమిటి డైరెక్టర్లు, మార్కెటింగ్ అధికారులు, నాయకులు నగేష్ రెడ్డి, బాడ్సీ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

ప్రైవేటు మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో ప్రైవేటు మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని పీవైఎల్, పీఓడబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్, రూరల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు మంగళవారం వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. గోదావరి, కే.సంధ్యారాణి, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో, మెడికల్ షాపుల్లో సర్వే నిర్వహించామన్నారు.

క్వాలిటీ మందుల పేరుతో అధిక ధరలకు విక్రయిస్తూ దోచుకుంటున్నారన్నారు. కొన్ని మెడికల్ ఏజెన్సీలు, షాపులు కాలపరిమితి పూర్తయిన మందులను కూడా అమ్ముతున్నారన్నారు. ఫార్మసిస్ట్ లేకుండానే, మెడికల్ ఫార్మసీ సర్టిఫికెట్ ఇతరులది తీసుకొని, ఆ పేరు మీద వేరొకరు మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారన్నారు. జనరిక్ షాపులల్లోనూ నిర్ణయించిన ధరల కన్నా అధిక రేట్లు వసూలు చేస్తున్నారన్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మెడికల్ షాపుల్లో విచ్చలవిడిగా మందుల అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో నడుస్తున్న మెడికల్ షాపుల్లో అధిక ధరల దోపిడీ తీవ్రస్థాయిలో ఉంటుందన్నారు. టాబ్లెట్లు మందులకు ప్రత్యేకమైన కంపెనీల పేర్లు పెట్టి మందులు పూర్తిస్థాయిలో తీసుకోవాలని కండిషన్లు పెట్టి, అధిక ధరలకు విక్రయిస్తున్నా రన్నారు. కొన్ని మెడికల్ షాపుల్లో మందులను నిలువ చేసే సదుపాయాలే లేవని, ఫార్మసిస్టులు లేరన్నారు. మందులకు సరైన బిల్లులు ఇవ్వడం లేదన్నారు. తద్వారా ప్రజలకు ప్రభుత్వానికి తీవ్రమైన నష్టం జరుగుతున్నదన్నారు. అందువల్ల మెడికల్ షాపులపై, ఏజెన్సీలపై ఔషధ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో దాడులు జరిపి మెడికల్ మాఫియా నియంత్రించాలని కోరారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సత్యక్క, జిల్లా నాయకులు పిట్ల రమ, పద్మ, నాగమణి, సునంద, నర్సవ్వ, అమూల్య, నాగమణి, పావని, శాంత, సరిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌మోసంతో లక్ష 63వేలు పోగొట్టుకున్న యువకుడు

- పోలీసులకు ఫిర్యాదుతో వెలుగులోకి

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్రానికి చెందిన ఓయువకుడు సైబర్ మోసగాళ్ల చేతిలో బలై లక్షలు పోగొట్టుకున్నాడు. తీరా చూస్తే మోసపోయానని పోలీసులను ఆశ్రయించడంతో దర్పల్లి ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసినట్లు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. మండలకేంద్రానికి చెందిన అగ్రమదు ప్రశాంత్‌కు నవంబర్ 1 న మధ్యాహ్నం సమయంలో ఒక గుర్తు తెలియని నంబర్ నుండి ఫోన్ వచ్చింది. దీంతో తాను స్పందించగా స్నేహితుడు రవి లాగా మాట్లాడి, నాకు ఆరోగ్యం బాగాలేదు.. హాస్పిటల్‌లో ఉన్నాను.. డబ్బులు కావాలి.. నేను మళ్ళీ పంపుతాను అని చెప్పాడు. దీంతో అకౌంటుకు 163100రూపాయలు పంపించాడు. తర్వాత తన స్నేహితుడు రవికి ఫోన్ చేసి అడగగా నాకు ఎటువంటి డబ్బులు రాలేవు. నేను ఆరోగ్యంగానే ఉన్నాను అని చెప్పాడు. దీంతో తాను సైబర్ నేరానికి గురయ్యానని గ్రహించి సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేసి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ను మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావు చేతుల మీదగా ఆవిష్కరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ చదువు, పోరాడు అనే నినాదం తోనే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆవిర్భవించి నిరంతరం విద్యార్థుల సమస్యలపై అధ్యయనం చేస్తూ పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ కన్వీనర్ సాయి కుమార్, కో కన్వీనర్లు చందు, సంజయ్, నాయకులు గౌతమ్, విజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెర్కిట్ తెలుగు మీడియంలో మంగళవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న వేళ పిహెచ్‌సి పెర్కిట్ పరిధిలో డాక్టర్ మైత్రి ఆధ్వర్యంలో వారి వైద్య బృందంతో జడ్పీహెచ్ఎస్ పెర్కిట్ తెలుగు మీడియం విద్యార్థులకు జలుబు, దగ్గు, జ్వరం వంటి తదితర వ్యాధులకు చికిత్స చేసి అవసరమైన మందులు అందజేశారు. వైద్య బృందం సహాయంతో వ్యాధుల పట్ల అవగాహన, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తడపాకల్ పాఠశాలకు ఎలక్ట్రిక్ బెల్ వితరణ

నవతెలంగాణ-ఏర్గట్ల

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తడపాకల్‌కు తాళ్ళ రాంపూర్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కిషన్ రెడ్డి ఎలక్ట్రిక్ బెల్ వితరణ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీలత, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావీద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

తొర్తిలో విద్యార్థులకు తిథి భోజనం అందించిన ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-ఏర్గట్ల



తిథిభోజనం అందిస్తున్న ఉపాధ్యాయుడు

తొర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు జి.అరవింద్ కుమార్, ప్రైమరీ స్కూల్, హై స్కూల్ విద్యార్థులకు తిథి భోజనంలో భాగంగా చికెన్ భోజనం అందించారు. గ్రామంలోని దాతలు మధ్యాహ్న భోజనంలో భాగంగా ఏదైనా తినుబండారాలను గాని భోజనాన్ని గాని విద్యార్థులకు అందించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు దశెంధర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల
వర్గీకరణను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

- మహాయన సోషలిస్టు పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి

నవతెలంగాణ-ఆర్మూర్



ఎన్నికైన మండల కమిటీ, నినాదాలు చేస్తున్న నాయకులు

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని మహాయాన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ అన్నారు. పట్టణంలో మంగళవారం ఎంఆర్‌పిఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ కేంద్రంగా వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని గ్రామ గ్రామాన మాదిగలు లక్షలాదిమందిగా డప్పులతో హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోవడం వల్ల మాదిగలు విద్యా, ఉద్యోగ,సాంఘిక సంక్షేమ రంగాలలో వెనుకబడిపోయారని అన్నారు. సుప్రీంకోర్టు ఆగస్టు 1వ తేదీన ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని తద్వారా మాదిగల 30 ఏళ్ల పోరాటం ఫలించిందని గుర్తు చేశారు. నిండు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి వర్గీకరణను అమలు చేస్తామని చెప్పి మాదిగలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ఎమ్మార్పీఎస్ నియోజక వర్గ ఇన్చార్జ్ మైలారం బాలు మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకున్న సామాజిక సమానత్వం కోసం ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అన్ని కులాలకు తమ జనాభా దామాషా ప్రకారం వర్గీకరించి వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనవరి 7 నుంచి అన్ని జిల్లాలలో డప్పు కళాకారుల సన్నాహక రథయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల కో ఇన్చార్జ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మైలారం రాము మాదిగ, మండల ప్రధాన కార్యదర్శిగా నుతిపల్లి సంతోష్ మాదిగ, అధికార ప్రతినిధిగా శుద్ధపల్లి గణేష్ మాదిగ, మండల కోశాధికారిగా మంగళారం రవి మాదిగ, మండల ఉపాధ్యక్షులుగా బొద్దుల రోహిత్ మాదిగ, మండల ఉపాధ్యక్షులుగా నలూరి చింటు మాదిగ, మండల కార్యదర్శిగా మేతరి రమేష్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా మంద సంజయ్ మాదిగ, గురడి రాజు మాదిగ, మైలారం జీవన్ మాదిగ, ఇందూరు నవీన్ మాదిగ సలహాదారులుగా రాజ గంగారం మాదిగ, మురళి కృష్ణ మాదిగ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల మాదిగ సంఘ పెద్దలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శుద్ధపల్లి మార్కు మాదిగ, నవీన్ మాదిగ, గంగాధర్, సాయన్న మాదిగ, నాయకులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- తహశీల్దార్ మహమ్మద్ షబ్బీర్
- డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భీంగల్ రూరల్

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ మహమ్మద్ షబ్బీర్, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎం బాలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాసరి పెంటన్న, ఉప తహసిల్దార్ శ్రీనివాస్ డీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు తీసి వారికి ఏ రంగంలో నైపుణ్యం ఉందో అందులో ప్రోత్సహించి విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు అనంతరం ఆయా పాఠశాలల్లో క్యాలెండర్లు పంపిణీ చేశారు. అనంతరరా జిల్లా అధ్యక్షులు ఎం బాలయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు, ఆదర్శ పాఠశాలలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలల సమస్యపరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు రాసరి పెంటన్న ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టో పెట్టిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీఏలు, పీఆర్సి సకాలంలో అమలు చేస్తామని భరోసా ఇచ్చి సంవత్సరకాలం పూర్తికావస్తున్న పట్టించుకోకపోవడం విచారకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్, ఈఎల్ సరెండర్ తదితర బిల్లులను సకాలంలో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు జాన్ విల్సన్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. సంవత్సర కాలంగా ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ లోన్స్, పెన్షనర్స్ చెల్లింపులు వంటి సప్లమెంటరీ బిల్స్ వెంటనే చెల్లించాలని, ఇంకా జాప్యం తగదని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గట్టు ఈశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి అయిన పిఆర్‌సి, 4 డిఏల బకాయిలు, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిటిఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు సంగీత, రంజిత్, శ్రీకాంత్, మధుకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమీర్‌నగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల రీవెరిఫికేషన్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అమీర్ నగర్ గ్రామంలో ఇటీవల నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై మంగళవారం ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ రీ వెరిఫికేషన్ చేశారు. గ్రామంలో గతంలో నిర్వహించిన ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుండి అర్హులను ఎంపిక చేసేందుకు సిబ్బంది చేసిన సర్వేలో భాగంగా తన యాప్ కు వచ్చిన ఐదు శాతం ఇందిరమ్మ ఇండ్లపై ఆయన రీ వెరిఫికేషన్ చేశారు. సిబ్బంది చేసిన సర్వేలో పొందుపరిచిన వివరాలను రీ వెరిఫికేషన్‌లో ఆయన మరోసారి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పరిశీలించారు. సర్వేలో లబ్ధిదారుల గుర్తింపులో ఏమైనా పొరపాట్లు చేశారా అనే విషయాలను ఎంపీడీవో రీ వెరిఫికేషన్‌లో పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులతో మాట్లాడి ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు కోసం సిబ్బంది చేసిన సర్వేలో భాగంగా ఆయా గ్రామాల్లో ఐదు శాతం రాండమ్ తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో సిబ్బంది ఏమైనా పొరపాట్లు చేసినట్లు గుర్తిస్తే రీ సర్వే చేసేందుకు తిప్పి పంపనట్లు తెలిపారు. సిబ్బంది సర్వేలో లబ్ధిదారుల వివరాలు తన రీ వెరిఫికేషన్ లో సరిపోలితే అట్టి లబ్ధిదారుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఖాళీ స్థలం ఉన్న లబ్ధిదారులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కేజీబీవీ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ రాజు మంగళవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి, విద్యార్థులకు అభిప్రాయం తెలుసుకున్నారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. శానిటేషన్ పని ఉందని, వర్కర్లను పంపమని ప్రిన్సిపల్ కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పాఠశాల పూర్వ విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జిరాయత్ నగర్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి, సామాజిక సేవకుడు తులసి కుమార్ పట్వార్ మంగళవారం సన్మానించినారు. పుడమి రత్న జాతీయ స్థాయి విశిష్ట సేవా పురస్కారం-2024 గాను అవార్డు రావడం జిరాయత్ నగర్ పాఠశాలకు ఎంతో గర్వకారణమని ప్రధానోపాధ్యాయురాలు సంతోషి రాణి కొనియాడారు. ఈ సందర్భంగా తులసి కుమార్ పట్వారీని పాఠశాల తరపున, పీఆర్టీయు సంఘం తరుపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జిల్లా మాజి అధ్యక్షులు తుమ్మల లక్ష్మణ్ పటేల్, పీఆర్టీయు జిల్లా ఉపాధ్యక్షులు వి లక్ష్మీ నారాయణ, ఆర్మూర్ అర్బన్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | జనవరి 08, 2025 | www.navatelangana.com

నర్సరీలో నీటి కొరత లేకుండా చూడాలి

● ప్రత్యేకాధికారి రాజారాం


నర్సరీని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-తాడ్వాయి

నర్సరీలో నీటి కొరత లేకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి రాజారామ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించారు. మొక్కలు ఏపుగా పెరిగేందుకు నీటి తడులు అవసరమని బెడ్లు వరుస క్రమంగా ఏర్పాటు చేయాలని, మొక్కల మధ్య గడ్డి మొక్కలు లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామ సమీపంలో గల కోతుల ఫలహారశాలలో సైతం చెట్లకు సక్రమంగా నీటి తడులు అందేలా చూడాల్సిన బాధ్యత పంచాయతీ సిబ్బందిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, టీఏ కృష్ణగౌడ్, పంచాయతీ కార్యదర్శి బాలు. తదితరులున్నారు.

ప్రజా సమస్యలను వెలికితీసేది నవతెలంగాణ

● ఎస్ఐ ఈ.సాయన్న



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-రెంజల్

ప్రజా సమస్యలను వెలికితీసేది నవతెలంగాణ దినపత్రిక అని ఎస్ఐ ఈ.సాయన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నవతెలంగాణ క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలికితీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో నవతెలంగాణ ప్రత్యేకంగా కృషి చేస్తుందని కొనియాడారు.

మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి

● జెడ్పి సీఈవో చందర్ నాయక్

నవతెలంగాణ-లింగంపేట్

నర్సరీలో మొక్కల పెంపకంలో తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా పరిషత్ సీఈవో చందర్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని నల్లమడుగు గ్రామంలోని నర్సరీని ఆయన పరిశీలించారు. మండల కేంద్రంలోని డంపింగ్ యార్డ్, వర్మి కంపోస్ట్ ఎరువుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల వారీగా ఏర్పాటు చేసిన నర్సరీలో మొక్కల పెంపకం కోసం నాణ్యమైన మట్టిని వాడాలన్నారు. నర్సరీలో మొక్కలు పెంచేందుకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో నర్సరీలను సంబంధిత కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. మొక్కలు కుళ్ళిపోకుండా చూడాలన్నారు. మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటిస్తేనే రానున్న హరితర కార్యక్రమానికి మొక్కలు సిద్ధంగా ఉంటాయన్నారు. డంపింగ్ యార్డ్, వర్మి కంపోస్ట్ ఎరువుల తయారీ కచ్చితంగా చేయాలని ఆయన సూచించారు. ఎరువుల తయారీతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీకి అదనంగా ఆదాయం వస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది తడి చెత్త పొడి చెత్తను వేరు చేసే సేంద్రియ ఎరువులు తయారు చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో నరేష్, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాలు సహకార చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

మహిళా సంఘాలు సహకార చట్టాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో చందర్ నాయక్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథకం లింగంపేట్ మండల సమాఖ్య సభ్యుల బైల శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ సంఘం సభ్యులకు సహకార చట్టం మ్యాక్స్ యాక్టివ్ 1955పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా విద్యాపరంగా అన్ని రంగాలలో పురుషులతో పోటీపడి ముందుండేందుకు సహకార చట్టాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మహిళా శక్తి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. గ్రామ సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలు అందించి ఆర్థికంగా ఎదగాలన్నారు. శ్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలతో మహిళా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వ్యాపార రంగంలో ముందుండాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళ సాధికారత సాధించవచ్చునని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ పిడి సురేందర్, మండల సమైక్య అధ్యక్షురాలు సులోచన, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, సీసీలు గంగరాజు, శ్రావణ్, మనసుర్, మెహర్, రాజేశ్వర్, మహిళా సంఘాల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.


నర్సరీని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో చందర్‌నాయక్

హమాలీ కార్మికులకు సీఐటీయూ మద్దతు



కార్మికులకు మద్దతు తెలుపుతున్న నూర్జహాన్

నవతెలంగాణ-వర్ని

సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రభుత్వం పెంచిన క్వింటాకు రూ.29 వేతనం అమలు చేయాలని హమాలీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలిపింది. మంగళవారం వర్ని మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ గోదాం వద్ద హమాలీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ సందర్శించి, సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రభుత్వం, సివిల్ సప్లై కమిషనర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే జిల్లాలో సీఐటీయూ సివిల్ సప్లై కార్మికులకు మద్దతుగా ప్రత్యక్ష పోరాటాలకు దిగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నేసాబ్, రైతు సంఘం నాయకులు లక్ష్మణ్, రాములు, హమాలీ యూనియన్ నాయకులు యూసుఫ్, గౌస్, ఖాజా, మోహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆడజన్మ పాట సీడీని ఆవిష్కరించిన ఎస్సై, మాజీ సర్పంచ్


సీడీని ఆవిష్కరిస్తున్న ఎస్ఐ తదితరులు

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత, ఆరెకటికే మోతిలాల్ రచించిన ఆడజన్మ అనే పాటల సీడీని గాంధారి ఎస్సై ఆంజనేయులు, మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ.. మోతీలాల్ ఆరె కటిక రచించిన ఆడపిల్ల వేదనని, వ్యథను, బాల్య వివాహాలు చేస్తే అమ్మాయి ఎన్ని కష్టాలు అనుభవిస్తుంది, అదనపు కట్నం కోసం ఆడపిల్లలు ఎలా బలైపోతున్నారనేది చాలా చక్కగా రచించారని ఆయన అన్నారు. ఈ పాట సమాజం మార్పుకోసం బాల్య వివాహాలు జరగకుండా ఆలోచింప చేసేలా అద్భుతంగా రచించారని అన్నారు. ప్రతి ఆడపిల్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారు. గాంధారి మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ మాట్లాడుతూ.. కుల వృత్తి చేస్తూనే కవితలు, పాటలు రాయడం అభినందనీయమని, ఆడజన్మ అనే పాట తల్లిదండ్రులకు ఆలోచింప చేసేలా ఉందని అన్నారు. రచయిత మోతీలాల్ ఆరె కటిక మాట్లాడుతూ.. సమాజంలో ఇప్పటికీ బాల్య వివాహాలు, అదనపు కట్నం కోసం జరుతున్న హత్యల నేపథ్యంలో ఈ ఆడజన్మ అనే పాట రచించినట్టు తెలిపారు. రచయిత ఆరెకటికే మోతిలాల్‌ను ఎస్ఐ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆరెకటిక లాస్య తదితరులు పాల్గొన్నారు.

చెరువులో దూకి యువకుడు మృతి

నవతెలంగాణ-గాంధారి

చెరువులో దూకి యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని ముదేల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధారి మండలంలోని ముదెల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ బాబా అలియాస్ డాన్ బాబా (32) అనేవ్యక్తి బతుకుదెరువు నిమిత్తం దుబాయ్‌కు వెళ్లి మూడు నెలల క్రితం తిరిగి వచ్చాడు. అప్పటి నుంచి తన భార్య ఎండి బి.పాషాకు గౌస్‌బాబాకు ఇద్దరికీ మనస్పర్థాలు వచ్చి ఆమె పుట్టింటికి వెళ్లింది. పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి రెండు మూడు రోజులు ఉండి తిరిగి తల్లిగారింటికి వెళ్లింది. ఎంత బతిమాలినా రానందున తను జీవితంపై విరక్తి చెంది సోమవారం ఉదయం ముదేల్లి గ్రామ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలిసిన గాంధారి ఎస్ఐ ఆంజనేయులు గాంధారి తహసిల్దార్ సతీష్‌రెడ్డి ముదెల్లి చెరువు వద్దకు వెళ్లి స్థానిక ఫైర్‌స్టేషన్ సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టారు. చీకటి పడటంతో ఆచూకీ లభించలేదు. కాగా మంగళవారం తెల్లవారుజామున మృతదేహాన్ని చెరువు నుంచి వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బాన్సువాడ ఆసుపత్రికి పంపారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు. ఎస్ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బాగేపల్లి రైతులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి కిసాన్ సెల్ మండలాధ్యక్షులు ఆగంటి సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులు మంగళవారం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ గ్రామ సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తమ గ్రామ సమీపంలోనున్న అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా తమ చెరువులోకి నీటిని అందించాలని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించి వారికి నీటిని చెరువులోకి తీసుకోవడానికి అనుమతిచ్చారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆగంటి సాయిబాబాగౌడ్, సాయగౌడ్, గోపాల్, సాయికృష్ణ, మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్, నాగయ్య, సాయిలు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులను జుక్కల్ ఎంపీడీవో మంగళవారం పరిశీలించారు. మండలంలోని ఖండేబల్లూర్ గ్రామాలను సందర్శించారు. మొదటగా సావర్‌గావ్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ సర్వే చేస్తున్న పనులను పరిశీలించగా.. కొంతమంది గ్రామానికి చెందినవారు గ్రామాలలో నివాసం ఉండడం లేదని అధికారికంగా పరిశీలనలో తెలిసింది. వాస్తవంగా నిరుపేద కుటుంబాలు పొట్ట నింపుకోవడానికి పట్టణాలకు పనుల కొరకు వలస వెళ్లారు. వారిని తిరిగి గ్రామాలకు రప్పించేందుకు ఫోన్ ద్వారా వారికి సమాచారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఖండేబల్లూర్ గ్రామంలో ప్రకృతి వనం, క్రీడా మైదానాలు, పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిపి కార్యదర్శికి పలు సూచనలు చేశారు. గ్రామాలలో చెత్తాచెదారం, మురికి కాలువలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మత సామరస్యంతో మెలగాలి

● ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్

ప్రజలు మతసామరస్యంతో మెలగాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచించారు. మంగళవారం బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లోని సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బ్రదర్ అనంతయ్య చౌదరి, చర్చి అధ్యక్షుడు జ్యోతిరావు, గంగాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాల, కారేగాం తండాలో ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి తనిఖీ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రిజిస్టర్, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా చదువు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు డల్లా సురేష్ జన్మదిన వేడుకలు


జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-ఎడపల్లి

ఎమ్మార్పీఎస్ ఉద్యమ కారులతోపాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ముందుండి అన్నీ తానై ప్రజలను చైతన్యం చేసిన డల్ల సురేష్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘం నాయకులతో పాటు ఆయన సన్నిహితులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నరహరి గౌడ్, ఎడపల్లి తాజా మాజీ సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, మంగళ్‌పహాడ్ మాజీ ఎంపీటీసీ బుడ్డ విజయలక్ష్మి పోశెట్టి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఎడపల్లి మ్యాతరి గంగాధర్, సాయి చిరు, చారి, కంచెరి శ్రీనివాస్, మచ్చూరి గంగాధర్, అలికే పోచయ్య, ఉదయ్, నవీన్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

నవతెలంగాణ-నిజాంసాగర్/తాడ్వాయి

మండలంలోని సుల్తాన్‌నగర్, నర్వ గ్రామ పంచాయతీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో ఐదు శాతం సూపర్ చెక్ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని ఆయన పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి మెనూ ప్రకారం పిల్లలకు భోజనం, గుడ్లను అందించాలని ఆయన టీచర్లకు సూచించారు. కార్యక్రమంలో సుల్తాన్‌నగర్, నర్వా పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ప్రత్యేకాధికారి..

తాడ్వాయి : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మండల ప్రత్యేక అధికారి రాజారాం పరిశీలించారు. మండలంలోని ఎండ్రియాల్ గ్రామంలో చేపట్టిన సర్వే అయిన కుటుంబ యజమానుల వివరాల నమోదును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఇన్చార్జి ఏపీఓ కృష్ణగౌడ్, పంచాయతీ కార్యదర్శి తదితరులున్నారు.

ఐక్యతగా ఉండి అన్ని సీట్లు గెలిపించుకోవాలి

● ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య



మాట్లాడుతున్న మద్దెల భాగయ్య

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రస్తుతం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యతగా ఉండి అన్ని సీట్లు గెలిపించుకోవాలని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ఆదేశాల మేరకే తాను సమావేశానికి హాజరైనట్టు తెలిపారు. తమకు కేటాయించిన స్థానాలను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు మండలాల్లోని మారు మూల గ్రామాల్లో నెలకొని ఉండే సమస్యలు దళిత కాలనీలోనే ఉంటాయని పరిష్కరించుకునేందుకు సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, స్థానాలను ప్రభుత్వ అనుమతితో రిజర్వేషన్‌గా వచ్చే స్థానాలను గెలిపించుకొని అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులకు కాంగ్రెస్ పార్టీలోనే సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు పూర్తిస్థాయిలో గుర్తింపు ఉన్నదని గుర్తుచేశారు. వచ్చే మార్చిలోగా ఎస్సీ కార్పొరేషన్‌లో పేదలైన ఎస్సీ కుటుంబాలకు వివిధ రకాల పథకాల కింద నిధులు మంజూరవుతాయని తెలిపారు. ఎస్సీలను విడదీసి ఏలెందుకు కొన్ని పార్టీలు ఏబిసిడి వర్గీకరణ పేరుతో గొడవలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అందరం కలిసి ఉండి మన నాయకులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గైనిశివాజీ, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు గైని రాజేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెట్టు రామచంద్రం, మండల నాయకులు గైని రాజలింగం, యూత్ ఉపాధ్యక్షులు దుద్దే సంతోష్, కీసరి రంజిత్, ఏరుకట్ల రవి, గఫూర్, గైని రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఎంతో అన్యాయం చేశారని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ అని విడతల వారీగా అరకొర మాఫీ చేసి రైతులకు వడ్డీకి సరిపోలేదని, రైతులను బ్యాంకు చుట్టూ తిప్పారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. సన్నరకానికి బోనస్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ఫ్రీ బస్, 200 యూనిట్ వరకు కరెంట్ ఫ్రీ, రైతులకు రైతుబంధు రూ.1200 ఇస్తుందని అన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ జడ్పీటీసీ ఉష గౌడ్, ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశం, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, డైరెక్టర్ నాగం గోపి కృష్ణ, మాజీ ఎంపీటీసీ షేకావత్ అలీ, మైనార్టీ మండలాధ్యక్షుడు గఫర్, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, తిరుపతి, సంజీవ్ రెడ్డి, ముజీబ్ తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ


విగ్రహావిష్కరణకు హాజరైన పలువురు


వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పొతంగల్

కోటగిరి మండల కేంద్రంలో వివేకానంద రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి భోదమ యానందచే రామకృష్ణ మఠం అధ్యక్షులు మంగళవారం వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి విగ్రహ దాత, మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ విశిష్ట అతిథిగా, గౌరవ అతిథిగా అప్పాల ప్రసాద్ హాజరయ్యారు. డా.మనోజ్ ఇసుకపై వివేకానంద చిత్రాన్ని వేసి అందరి మన్ననలు పొందాడు. అప్పాల ప్రసాద్ తన ప్రసంగాన్ని అద్భుతమైన దేశభక్తి గేయంతో మొదలుపెట్టి, ప్రపంచంలో భారతదేశం గొప్ప సాంస్కృతిక, సాంప్రదాయ దేశమని తెలిపారు. అన్ని దేశాలకు మార్గదర్శమన్నారు. బిబి పాటిల్ మాట్లాడుతూ.. వివేకానందుని జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. గౌరవనీయులు స్వామి భోదమయానంద ముగింపు ప్రసంగంలో వివేకానంద బోధనల తెలుసుకుని ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల యాజమాన్యం, ప్రజలు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

● బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పొతంగల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి కోటగిరి పొతంగల్ మండల కేంద్రాల్లో మంగళవారం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహిళలకు రూ.2,500 ఇవ్వాలని, వికలాంగుల పెన్షన్ రూ.6,000కు పెంచాలని, రైతు భరోసా రూ.15,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ వైస్‌చైర్మన్ జుబేర్, మోచి గణేష్, సూదం నవీన్, శివసూరి, రమేష్ యాదవ్, సక్కేవారి సాయిలు తదితరులు పాల్గొన్నారు.